


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :321 బుధవారం , మార్చి 18, 2026, పేజీలు -20 వెల :5/-


# ప్రకృతి వ్యవసాయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా రైతులకు ఫార్మర్ కిట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంగళవారం రోజు సచివాలయంలో ప్రారంభించారు. మంగళవారం రోజు నిర్వహించిన "రైతునేస్తం" కార్యక్రమం లో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో మంత్రి రైతులతో నేరుగా ముచ్చటించారు వారి అనుభవాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రిమాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. - మిగతా2లో




# కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

## ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారం లో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. - మిగతా2లో



# రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కెటిఆర్ వ్యాఖ్యల పై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.' మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. - మిగతా2లో



# అబద్దాలు, సెటైర్లు వేయడం మానుకో


## మహిళలకు ఎవరేం చేశారో వారినే అడుగుదాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులైనా, బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ - మిగతా2లో



# మీ సాయం మాకక్కర లేదు

## మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. - మిగతా2లో

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

## దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400మంది ప్రాణాలు కోల్పోగా 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని ఈ దాడిలో 400మంది ప్రాణాలు కోల్పోయారని - మిగతా2లో

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. - మిగతా2లో



# దరఖాస్తు కట్టలతో వెళ్లడం పై భద్రతా సిబ్బంది అభ్యంతరం

## అసెంబ్లీ గేటు వద్ద బిజెపి ఎమ్మెల్యేల నిరసన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. - మిగతా2లో

# కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపింఏందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్జీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని - మిగతా2లో





# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

## అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్

2

# స్పీకర్ జడ్జిమెంట్‌ను ప్రశ్నించిన కేటీఆర్

## తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పొంగులేటి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** స్పీకర్ జడ్జిమెంట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించడం ఆయన అహంకారానికి నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాసనసభలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ టిక్కెట్ పై - మిగతా2లో

## కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

-మొదటిపేజీ తరువాయి

గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## అబద్ధాలు, సెటైర్లు వేయడం మానుకో

-మొదటిపేజీ తరువాయి

బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ కేటీఆర్‌కు మంత్రి చురకలంటించారు. ఫ్రీ బస్ పై కేటీఆర్ సెటైర్లు, తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు, ఎగతాళి మాటలు బంద్ చేయాలన్నారు. పదేళ్ళు మంత్రిగా మహిళల కోసం కేటీఆర్ ఏం చేశారని సీతక్క ప్రశ్నించారు. మహిళా సంఘాలు ఐదు లక్షల కంటే ఎక్కువ తీసుకోకుండా బారికేడ్లు పెట్టారని.. ఇప్పుడు ఆ బారికేడ్లను తొలగిస్తున్నామని చెప్పారు. ఎవరి హయాంలో మహిళా సంఘాలు బాగా నడుస్తున్నాయో వెళ్లి మహిళలను అడగాలని మంత్రి సవాల్ చేశారు. అభయ హస్తం డబ్బులను కూడా గత ప్రభుత్వం వాడుకుందని సీతక్క ఆరోపించారు. శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తున్నామని మంత్రి వివరించారు. మహిళలకు చెందిన అభయ హస్తం డబ్బులను కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలపై రూ.3000 కోట్ల భారం పెట్టిపోయిందన్నారు. కేటీఆర్ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## దరఖాస్తు కట్టలతో వెళ్లడం పై భద్రతా సిబ్బంది అభ్యంతరం

-మొదటిపేజీ తరువాయి

పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు-భద్రతా సిబ్బంది. మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్‌ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. కాగా.. రైతు సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిరసనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదిలాబాద్ కేంద్రంగా బీజేపీ ఎమ్మెల్యే పర్యటించారు. రైతుల నుంచి పంటల బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తగిన న్యాయం జరగాలంటే బీమా పథకం అమలు అవసరమని బీజేపీ ఎమ్మెల్యే పట్టుబట్టారు. వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

## స్పీకర్ జడ్జిమెంట్‌ను ప్రశ్నించిన కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేశారని సభ దృష్టికి కేటీఆర్ తీసుకువచ్చారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ, కేటీఆర్ జడ్జిమెంట్ కాపీని పూర్తిగా చదివి మాట్లాడాలని సూచించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సభాపతి జడ్జిమెంట్‌ను కేటీఆర్ ప్రశ్నించడం సరికాదని అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. కేటీఆర్ కట్టుకథలు చెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వంపై పదేపదే ఆరోపణలు చేసే బీఆర్ఎస్ పార్టీ వరుసగా నాలుగు ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందని నిలదీశారు. అసెంబ్లీ, పార్లమెంట్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా ఓడిపోయారని అన్నారు. నిరంకుశానికి బ్రాండ్ అంబాసిడర్లు బీఆర్ఎస్ నాయకులు అని మంత్రి అన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

-మొదటిపేజీ తరువాయి

రూ.42 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 489 క్లస్టర్లు దాదాపు 61,125 ఎకరాలలో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికా చేయడం జరిగిందని అందుకు గాను 61,125 మంది రైతులను ఎంపిక చేసి రైతు వేదికలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసారు.అంతే గాక వీరికి సాగులో మరియు మార్కెటింగ్ లో తోడ్పడే విధంగా కృషిసఖి లను క్లస్టర్ కు ఇద్దరు చొప్పన నెలకి 5000 గౌరవ వేతనం ఇచ్చి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బీజామృతం, జీవామృతం, దశపర్ణి వంటి జీవ ఉత్పాదకాలు స్వయంగా తయారు చేసుకోలేని రైతుల కోసం ప్రభుత్వం BRC లను (జీవ ఉత్పాదక తయారీ కేంద్రాలు) ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రతి BRCకి ఇందుకు రూ లక్ష కేటాయించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నర్మెట్టలో రైతు మహోత్సవాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ, పశుసంవర్ధక,అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే దాదాపు 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22న నర్మెట్టలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మొదటి విడుత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.20,600/- కోట్ల రైతు రుణమాఫీ ఒకే దఫాలో విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అంతేగాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 9 రోజులలో 9000/- కోట్లు రైతు ఖాతాలలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని అన్నారు. రైతు మహోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు భారీ ఎత్తున హాజరుకావాలని పిలుపునిస్తూ, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా ాజూాలు, ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. అదేవిధంగా నూనె గింజలు, పప్పుదినుసులు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంలో సహకరిస్తుందని, ప్రకృతి విపత్తులు, పక్షులు, జంతువుల వల్ల కలిగే నష్టాలు తక్కువగా ఉంటాయని మంత్రి వివరించారు.

# మీ సాయం మాకక్కర లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

-మొదటిపేజీ తరువాయి

ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గానిస్థాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని అఫ్గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని అఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. తన పార్టీ అధిష్టానానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రం కోసం కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు , భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి

**- టీఆర్ పీ జిల్లా అధ్యక్షులు గైని సాయిమోహన్**

**ముధోల్:17మార్చ్(తెలంగాణ పత్రిక)**

పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి పనులు ఐదేళ్లుగా బేస్ మెంట్ దశలోనే ఆగిపోయాయని టీఆర్ పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ అగ్రహాం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని పిల్లర్ల దశలో నిలిచిపోయిన 30 పడకల ఆసుపత్రి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో ప్రారంభమైన ఆసుపత్రి పనులు ఐదేళ్లుగా పూర్తి కాకపోవ డం ఎంతో విడ్డూరమ్మన్నారు. అధికార ప్రభుత్వం ఆస్పత్రి పనులను పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పూర్తిగా శిథిలావస్థ లో చేరుకపోవడంతో రోగులు, వైద్య సిబ్బంది ప్రాణాలను అరచేతులో పెట్టుకొని వైద్య సేవలు కొనసాగిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఆర్భాటంగా ఆస్పత్రి పనులు ప్రారంభించిన నిమ్మకు నిరెత్తినట్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారన్నారు. నిరుపేద లకు ప్రభుత్వ వైద్యం అందరి ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.ఆస్పత్రి నిర్మాణ



పనులు ఎందుకు నిలిచిపోయాయి... నిధులు మళ్లింపులు జరిగయా అనే అంశాల పైన ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ఆసుపత్రి పనులు ప్రారంభించని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జే.శంకర్, టిఆర్ పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు

**- ఎమ్మెల్యే సంజయ్‌పై జీవన్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**జగిత్యాల, మార్చి 17, (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిస్థితులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడాలని కోరుకోవడం లేదని స్పష్టం చేసిన జీవన్ రెడ్డి, అలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని విడిచిపెట్టడం ఎవరికీ సులభం కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని చెప్పడం సాధారణ విషయమేనని, కానీ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సమంజసం కాదని విమర్శించారు. నామినేటెడ్ పోస్టులు, కార్యకర్తల హక్కుల్లో జోక్యం పెరిగిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగలేదని, దీనికి సంజయ్ జోక్యమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో జగిత్యాల ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా నిలిచిందని, అనేక ఎన్నికల్లో విజయం సాధించిందని గుర్తు చేశారు. రైతులు, కార్మికులు, మహిళల హక్కుల కోసం తాను నిరంతరం పోరాటం చేశానని తెలిపారు. బలహీన వర్గాలకు కేటాయించిన పదవుల విషయంలో లోపాలను సవరించేందుకు కృషి చేసినట్లు చెప్పారు. జిల్లాలో అక్రమ నిర్మాణాల తొలగింపుపై కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అమలు జరగడం లేదని విమర్శించారు. పెట్రోల్



పంప్ పేరుతో జరిగిన ఆక్రమణలపై కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో గౌరవం ముఖ్యమని, అవమానాలను భరించడం కష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే కొంతమంది ఎమ్మెల్యేలను పార్టీ అంతర్గత వ్యవహారాల నుండి దూరంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో ఆలస్యం జరుగుతోందని, ముఖ్యంగా గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా నిధుల విషయంలో ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. తాను ఇప్పటికీ కాంగ్రెస్‌లోనే ఉన్నానని, పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని స్పష్టం చేశారు.

# పేకాట పై సూర్యాపేట పోలీస్ ఉక్కుపాదం

**- రూ.76,400 వేల నగదు, 10 మొబైల్ ఫోన్లు, 4 బైకులు స్వాదీనం**
**- అంతరాష్ట్ర సరిహద్దు వెంట అర్ధరాత్రి పోలీస్ రైడ్**
**- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్**

**సూర్యాపేట మార్చి 17((తెలంగాణ పత్రిక):**

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పై ఉక్కుపాదం మోపుతామని, నిందితులు ఎంతటివారైనా కఠినచర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీ నరసింహ ఐపీఎస్16వ తేది అర్ధరాత్రి సమయంలో నమ్మదగిన సమాచారంపై కోదాడ పట్టణ పోలీసులు, స్పెషల్ బ్రాంచి పోలీసులు సంయుక్తముగా మెల్లచెరువు మండల పరిది రామాపురం, భూడాడు గ్రామాల సరిహద్దు శివారులో నిర్మానుష్య ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న, ఆడుతున్న దాడులు నిర్వహించి 9 మంది పేకాటరాయుళ్లను ఆరెస్ట్ చేసి, 4 ద్విచక్ర వాహనాలు, 10 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకుని, 9 మంది పేకాట రాయుళ్లని అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగినది. ఈ దాడిలో రూ.76,400 నగదును సీజ్ చేయడం జరిగినది. పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, వ్యవస్థీకృతంగా నిర్వహించిన, సహకరించిన అలాంటి వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కావున ప్రజలు ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు



దూరముగా ఉండాలని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాల పై జిల్లా పోలీస్ శాఖ ఉక్కు పాదం అవుతుందని ఇసుక అక్రమ రవాణా, చేసిన ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం నిర్వహించిన, పశువులను జంతువులను అక్రమంగాబి రవాణా చేసిన అలాంటి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

# కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ ఎస్పీ నరసింహ

**- ఫిర్యాదులు, కేసులు పెడింగ్ ఉంచకుండా పని చేయాలి**
**- ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక**
**- రంజాన్, ఉగాది పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సవాలు కలిసి మెలిసి జరుపుకోవాలి**
**- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్**

**కోదాడ, మార్చి 17(తెలంగాణ పత్రిక):**


జిల్లాలోని పోలీస్ స్టేషన్లో తనిఖీలు భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనకి చేసినారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నందు నిర్వహిస్తున్న రికార్డ్స్, ఫిర్యాదుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, కమ్యూనిటీ కార్యక్రమాలు, సీసీ కెమెరాల నిర్వహణ ను పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను పెండింగ్ ఫైల్స్ పరిశీలించాలని సూచించారు.ఈ సందర్భంగా రికార్డ్ నిర్వహణ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం ట్రాఫిక్ పునరుద్ధరణ అంశాల గురించి పట్టణ పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకు సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై వేగంగా స్పందించి వారికి భరోసా కల్పించాలని కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వేగంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పని చేయాలని అన్నారు. ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రత పట్ల, సైబర్ మోసాల పట్ల, సామాజిక భద్రత పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్



నిర్వహణ అవతరణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రజలకు వాహనదారులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపార నిర్వహకులు రోడ్లపై వస్తువులు పెట్టి అమ్మకూడదని రోడ్లను ఆక్రమించడం వల్ల వచ్చి పోయే వాహనాలకు సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు.రంజాన్ దసరా పర్వదినాలు ఒకేసారి వస్తున్నందున ప్రజలు ఒకరికొకరు సోదరా భావంతో ఉంటూ మతాలకతీతంగా ఉత్సవాలను కలిసి మెలిసి జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రతలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుంది అన్నారు.ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ లు సుదీర్, చిన్న మాల్సూర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజి రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఎస్సి నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- కోటగిరి ఎంపీడీవో విష్ణు వెల్లడి.**



**కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 17.**

కోటగిరి మండలంలోని వివిధ గ్రామాల షెడ్యూల్ కులాల వర్గానికి చెందిన (ఎస్సీ) నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోటగిరి ఎంపీడీవో విష్ణు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డు నుండి ఒక్కరు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 17 తేది నుండి మార్చి 24 తేది 2026 సంవత్సరం వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## శ్రీ నల చక్రవర్తి నాటక మహోత్సవం మహ్మదాపూర్ గ్రామంలో

**తెలంగాణ పత్రిక రైకోడ్ మండలం: మార్చ్ 17:-**

రైకోడ్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో శ్రీ నల చక్రవర్తి నాటక కార్యక్రమం 19-3-2026 నాడు నాటక కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది. ఇట్టి నాటక కార్యక్రమానికి రైకోడ్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ నాటక కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా, ఈ నాటకమును ఆహ్వానించువారు శ్రీ శారదాబాయి బసవరాజ్ పటేల్ ఎక్స్ ఎంపీపీ రైకోడ్, మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ మరియు ఉప సర్పంచ్ శ్రీనివాస్ కోడూరు, పంచాయతీ కార్యదర్శి సుజాత గారు.. గ్రామ పెద్దలు, తమ ఆహ్వానాన్ని తెలంగాణ దినపత్రిక ద్వారా రైకోడ్ మండల ప్రజలకు తెలపడం జరిగింది.

## డయల్ యువర్ డీఎం కార్యక్రమం కోదాడ డిపో

**కోదాడ, మార్చి 17 (తెలంగాణ పత్రిక):**




ప్రయాణికులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే లక్ష్యంతో టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో కోదాడ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కోదాడ డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం 18 బుధవారం నిర్వహించ బడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు బస్సు సేవలకు సంబంధించిన తమ సమస్యలు, సూచనలు మరియు అభిప్రాయాలను నేరుగా డిపో మేనేజర్‌కు ఫోన్ ద్వారా తెలియజేసే అవకాశం కల్పించబడింది. ప్రయాణికులు ఫోన్ నంబర్: 99592 26307 కు ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు కాల్ చేసి తమ సమస్యలు, సూచనలు తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదు మరియు సూచనను పరిశీలించి, వాటికి తక్షణమే పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎస్ఆర్టీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అందులో భాగంగానే ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.కాబట్టి కోదాడ డిపో పరిధిలో ప్రయాణించే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అభిప్రాయాలు, సూచనలు మరియు సమస్యలను తెలియజేయాలని డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు కోరారు.

## అర కిలోమీటర్ ప్రయాణానికి అరిగోస.. నరకం చూస్తున్న వాహనదారులు.. రోడ్డు పూర్తయ్యేదేన్నడు..

**- గుంతలతో లోయను తలపిస్తున్న కోర్కాల్ రోడ్డు మార్గం..**

**వీణవంక ప్రతినిధి, మార్చి 17 ( తెలంగాణ పత్రిక).**



కరీంనగర్ -జమ్మికుంట పట్టణాలను కలిపే ప్రధాన రహదారి మార్గమధ్యం లో వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని, రోడ్డు వల్ల వేలాది వాహనాలు, ప్రయాణికులు అర కిలోమీటర్ ప్రయాణాన్ని అరిగోస పడుతూ, నరకాన్ని అనుభవిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణం గా, నాలుగు వరుసల రోడ్డు వాయిదా పడిన, ఉన్న రోడ్డును కనీసం తారు రోడ్డు వేయకపోవడం వల్ల, అధిక బరువుతో ఇసుక లారీల రాకపోకలతో ప్రధాన రోడ్డు మార్గం భారీ గుంతలతో లోయను తలపిస్తుంది. రాత్రిళ్ళు అయితే వాహనదారులు ప్రమాదం అంచున ప్రయాణం వలె, భయపడుతూ నిదానంగా వెళ్లిన, మూలమలుపుల వద్ద ప్రమాద సంఘటనలు కోకోలలుగా జరిగి కుటుంబ జీవితాలు విచ్ఛిన్నమై, ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి,తాత్కాలిక తారు రోడ్డు వేసి, వాహనదారులను ప్రమాదాల నుంచి రక్షించాలని ప్రయాణికులు, మండల ప్రజలు, వాహనదారులు వేడుకుంటున్నారు.

## రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీకి ప్రత్యేక అధికారులు

- నియమించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాల యాల పక్కాగా నిర్వహణకు అలాగే వసతులు పరిశీలించేందుకు, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తినేందుకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నియమించారు. జిల్లాలోని ఆయా మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని, ఆయా హాస్టల్లో కనీస వసతులు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అధికారులుగా వివిధ శాఖల అధికారులను నియమించారు. సోమవారం నుంచి మొదలు ఆదివారం వరకు ఒక్కో అధికారి ఒక్కో రోజున తమకు కేటాయించిన రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి దాన్ని నాణ్యతను, కనీస వసతులు పరిశీలించనున్నారు.

## చలివేంద్రం సెలవుల్లో నిరాశలో ప్రయాణికులు



వీణవంక ప్రతినిధి,మార్చి 17( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి వెళ్లే క్రాస్‌వద్ద, ప్రయాణికుల, బాటసారుల, వాహనదారుల, వ్యవసాయదారుల దాహార్తిని తీర్చేందుకు మార్చి 11వ తేదీన చలివేంద్రాన్ని హిమ్మత్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కానీ, కనీసం వారం రోజులు దాటక ముందే చలివేంద్రం నిర్వహణ లేకపోవడం,పలు సందేహాలకు, కారణాలకు తావిస్తోంది. పోతిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, హిమ్మత్ నగర్, కొండపాక, రెడ్డిపల్లి, ఆయా గ్రామాల వ్యవసాయ రైతులు, జమ్మికుంటకు వెళ్లేవారు సైతం రోడ్డు మార్గం గుండా ప్రయాణాన్ని కొనసాగిస్తారు. వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం, కానీ, కొన్ని రోజుల్లోనే చలివేంద్రాన్ని సరిగ్గా నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## పంతులుపల్లి పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం




నల్లబెల్లి మార్చి 17 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం, నాగరాజుపల్లి గ్రామపరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, సహోపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రాధారపు శివాని హెడ్మాస్టర్‌గా, ఎర్ర లాస్య సర్పంచ్‌గా, ఏఏపిసి చైర్మన్‌గా బైరి ప్రసన్న, ఉపాధ్యాయులుగా నేతునూరి వర్షిత రాధారపు రుత్విక్ తేజ వ్యవహరించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత ఏఏపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి పాఠశాలను సందర్శించి, స్వయం పరిపాలనా దినోత్సవంలో చురుకుగా పాల్గొన్న చిన్నారులను అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్

భిక్కనూరు మార్చి 17 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, తనిఖీలో భాగంగా ఆస్పత్రిలో ఫార్మసీ రికార్డులు,ల్యాబ్, ఆస్పత్రిలో ఉండే పేషంట్ వార్డును పరిసర ప్రాంతాలను పరిశీలించారు,ఆస్పత్రికి వచ్చే పేషెంట్లను వివరాలను అడిగి తెలుసుకుని వారికి అందిస్తున్నటువంటి వైద్యంగురించి తెలుసుకొని పలు సూచనలు చేశారు, ఆసుపత్రిలోని సమస్యలను విని సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు,అనంతరం ఆసుపత్రిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుతీరును, రికార్డులను పరిశీలించి సిబ్బందికి అన్ని కార్యక్రమాలు 100% పూర్తి చేయాలని ఆదేశించారు ఈ క్రమంలో డాక్టర్ దివ్య,ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలను బలోపేతం చేద్దాం



- సిపిఎం నాయకులు, కోబల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 17

లక్ష్మీదేవి పల్లి మండలం బాపూజీ తండా గ్రామంలో మంగళవారం జరిగిన అమరజీవి కామ్రేడ్ వాంకుడోత్ బిచ్చ 25వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కోబల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేడు సమాజంలో జరుగుతున్న ఆర్థిక,సాంఘిక, రాజకీయ అసమానతలకు నేటి పాలకులు కారణమని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నేడు నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా ఈ తరుణంలో గిరిజన ప్రజానీకానికి 25 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో నిధులు కేటాయించి గిరిజన అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం గిరిజనులు నివసిస్తున్న జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి ఈ జిల్లాలో గిరిజనుల వైద్య విద్య మౌలిక సౌకర్యాలు కల్పన కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేసి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి నిధులు సాధించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తేజావత్ వెంకన్న, వాంకుడోత్ సురేష్, తేజవత్తు శ్రీను, గుగులోత్ గణేష్, వాంకుడోత్ వెంకటేష్,వాంకుడోత్ ఆశ్రీరామ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయోద్యమంలో పాఠశాల భవనం పై జాతీయ జెండా ఎగురవేసిన ధీరుడు కేఎల్ నరసింహారావు





- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు


భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 17

బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన భారత జాతీయ ఉద్యమంలో భాగంగా 11 సంవత్సరాల వయసులోనే పాఠశాల భవనం పై జాతీయ జెండాను ఎగరేసిన ధీరుడు కేఎల్ నరసింహారావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కొనియాడారు స్థానిక మంచి కంటి భవన్లో కేఎల్ నరసింహారావు వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా కేఎల్ చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేఎల్ నరసింహారావు గారు జాతీయ ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని తెలిపారు భూమికోసం భుక్తి కోసం పెట్టి నుండి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని రైతులు కూలీలకు అండగా నిలిచాడని తెలిపారు.భూస్వాములు దొరలకు వ్యతిరేకంగా రైతులకు అండగా బండి పట్టాల ఉద్యమం నడిపారని తెలిపారు. ఇల్లందుకు మొట్ట మొదటి ఎమ్మెల్యేగా ఆదర్శ పరిపాలన అందించారని కొనియాడారు.తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో పని చేసిన కమ్యూనిస్టు యోధుడని అన్నారు. కడవరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కామ్రేడ్ కేఎల్ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. పేద ప్రజలకు అండగా నిలబడటమే కేఎల్ నరసింహారావుకి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు లింగయ్య నందిపాటి రమేష్ జలాల్ సతీష్ బాలకృష్ణ రఘు వెంకటేశ్వర్లు సలీం తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న చారి ట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాదాచార్య

నర్సంపేట మార్చి 17 తెలంగాణ పత్రిక

కుటుంబ సమేతంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాద చార్య...తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఉన్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 500 ఏళ్ల నాటి మట్టి విగ్రహం కొలువై ఉంది, ముఖ్యంగా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు జరిగే జాతర, అగ్నిగుండాల వేడుకలకు లక్షలాది భక్తులు తరలివచ్చరని. ఇది చేర్యాల మండలానికి, సిద్దిపేట పట్టణానికి సమీపంలో ఉంటుందని. కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ప్రత్యేకతలు: తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలంలోని కొండపై ఈ ఆలయం ఉంది. ప్రధాన దేవుడు: కొమురవెల్లి మల్లికార్జున స్వామి, శివుని అవతారంగా భక్తులు విశ్వసిస్తారు. జాతర విశేషాలు మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు జరిగే జాతరలో, భక్తులు పసుపు, కుంకుమ, మట్టి విగ్రహాలతో పూజలు చేస్తారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారికి పట్నం (రంగులతో వేసే రంగవల్లి) సమర్పిస్తారు. అగ్నిగుండాలు: బ్రహ్మోత్సవాల ముగింపులో అగ్నిగుండాల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని శివశక్తి పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివసామరాజ్ గురూజీ యాదవ పాదచార్య వారు తెలిపారు.



# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ శిక్షణ





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 17

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆహార భద్రత పరిశుభ్రత ప్రమాణాలపై వీధి ఆహార విక్రేతలు, రెస్టారెంట్ యజమానులు వంటకారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పాల్వంచలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ హాజరై ఆహార భద్రత మరియు పరిశుభ్రత పాటించడం ప్రజారోగ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆహార పదార్థాలను శుభ్రంగా తయారు చేయడం, వంట ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, తాగునీటిని శుద్ధిగా వినియోగించడం, ఆహార పదార్థాలను సరైన విధంగా నిల్వ చేయడం, ఆహార తయారీలో పాల్గొనే వారి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీ శరత్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ & హైజీన్ ట్రైనర్ శ్రీమతి నందిని పాల్గొని ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత చర్యలు మరియు ఆహార కలుషితాన్ని నివారించే విధానాలపై వివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెస్టారెంట్ యజమానులు, వంటకారులు వీధి ఆహార విక్రేతలు పాల్గొని శిక్షణ పొందారు. ప్రజలకు సురక్షితమైన పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

# మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**- మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమణులు**

మంగపేట,మార్చి17 (తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం మంగపేట మండలంలోని దొమేడ గ్రామంలోనీ ముస్లిం సోదరుల మసీద్ కు చుట్టూ ప్రహరీ గోడ కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి తెలియజేయాగ వెంటనే మంత్రి సీతక్క స్పందించి 6 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ మంజూరు చేయగా మంగళవారం నిర్మాణ పనులను ముస్లిం మత పెద్దలు మొల్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులచే ప్రారంభించారు అనంతరం మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమనులు అదేవిధంగా రంజాన్ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఇది చాలా పవిత్రమైన నెలగా వారు భావిస్తారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పంపగా కాంగ్రెస్



పార్టీ నాయకులచే ముస్లిం కుటుంబాలకు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు పల్నాటి సంతోష్ మహ్మద్ ఆశీ కొమరం కన్నయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై గీసుగొండ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

పరకాల/గీసుకొండ/ మార్చి 17 తెలంగాణ పత్రిక

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాం చందర్ రావు ,జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసిస్తూ గీసుగొండ బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రైతు భరోసా, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి వంటి ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. పెట్టుబడి సాయం అందక రైతులు అప్పులపాలవుతున్నారని, ఆసరా పెన్షన్ల కోసం అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, రాధారాపు శివకుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బిల్లా రమేష్, గోదాసి అశ్విన్ కుమార్, 15,16 డివిజన్ అధ్యక్షులు ల్యాదెళ్ల ప్రభాకర్, జంగిలి ప్రసన్న, రాం ప్రసాద్, జనరల్ సెక్రెటరీలు కందికొండ ప్రదీప్, సంతకాల



శ్రీనివాస్,రంజిత్, వెంకటేష్, అల్లం కేదారి, ఉపాధ్యక్షులు మహిళా మోర్చా అధ్యక్షులు బందెల రేణుక సొసైటీ డైరెక్టర్ లే కపల్లి స్వామి శక్తి కేంద్ర ఇంచార్జ్ పిల్లల రవీందర్ గౌడ్ భూత్ అధ్యక్షులు నారెళ్ళ రాములు జల్లా నాగరాజు అన్వేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు

**- ఏడాది గడుస్తున్న జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ కావడం లేదు...**

**- అధికారులకు ఆదాయం మీద ఉన్న ఆసక్తి ప్రజల సమస్యలపై లేదు...**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 17,(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ కార్పొరేషన్ గా ఉన్నతి చెంది ఏడాది గడిచిన అధికారులకు మాత్రం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పట్టింపులేదనే విమర్శలు ప్రజల్లో వెళు వెత్తుతున్నాయి. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఉన్నతి చెందిన తర్వాత నస్పూర్, వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట, చందనపూర్ గ్రామాలు విలీనం అయ్యాయి. ఇక అప్పటినుండి ఆ గ్రామ ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లోనే పొందాల్సి ఉంటుంది. కానీ ఏడాది గడిచిన ఇప్పటివరకు ఆ గ్రామ ప్రజలకు సాధారణ పత్రాలు సంబందిత అధికారులు అందజేస్తున్నారు. వాటిని ఇతరాత్ర వాటికీ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. మీ సేవా నిర్వాహకులు మాత్రం దరఖాస్తు దారులను తిరిగి కార్పొరేషన్ కార్యాలయానికి పంపిస్తున్నారు. అక్కడ తమ వద్ద ఏమిలేదని, అన్లైన్ లో కావడం లేదని తెలుపుతున్నారు. కార్పొరేషన్ అధికారుల వద్ద నిలిచి పోయాయని అనడం తో మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇంకా విలీన గ్రామాల కు సంబంధించి ఉన్నతాధికారుల వద్ద పెండింగ్లో ఉన్నాయని అనడంతో చేసేది ఏమిలేక మిన్నకుండి పోతున్నారు.

**ఆదాయం పై ఉన్న ఆసక్తి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో లేదు....**

మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయిన గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేయడం లో ఉన్న ఆసక్తి మిగతా వాటిపై ఎందుకు లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే వాటిపై అధికారులు ఎక్కువ మక్కువ చూపుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికి పెన్షన్ లు కూడ అందడం లేదు. సిడిఏంఏ అధికారుల వద్ద ఇదివరకే గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది. అక్కడ వీటికి సంబంధించి ఒక సాఫ్ట్ వేర్ కాపీని మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల లేదా సంబంధిత మండల పరిషత్ కార్యాలయానికి పంపిస్తారు. అక్కడినుండి మున్సిపల్ కార్పొరేషన్‌లో మెర్జ్ చేస్తారు. ఇక్కడ గ్రామాల సమాచారం ఇందులో మెర్జ్ చేస్తే ప్రజల సమస్యల పరిష్కారం



సమాసిపోతుంది. అయినప్పటికీ కార్పొరేషన్ అధికారులు గ్రామాల సమాచారం ఉన్నతాధికారులకు పంపిం చిన ఆలస్యం అవుతుంది. మరి విలీన గ్రామాల ప్రజలు ఇంకెంత కాలం వేచి చూడాలో చూద్దాం...



**ఆర్థిక సంవత్సరం అనంతరం సమస్య పరిష్కారం...**

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్...**

కార్పొరేషన్ పరిధిలో గల ఐదు విలీన గ్రామాలకు సంబందించి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ ద్వారా పొందేందుకు దరఖాస్తు దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వీటికి సంబందించి సి డి ఏం ఏ అధికారులకు కార్పొరేషన్ నుండి పూర్తి సమాచారం అందజేశాము. అక్కడి నుండి మండల పరిషత్ కార్యాలయానికి డేటా సెండ్ చేస్తే అప్పుడు కార్పొరేషన్ లో మెర్జ్ అవుతాయి. అంతే కాకుండా పెన్షన్స్ కూడ నిలిచిపోయాయి. ఇవన్నీ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి అంటే ఏప్రిల్ నెలవరకు పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అయ్యేటట్లు ఉంది..

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి

**- కార్పొరేట్ శక్తులకుకేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు**

**- నూతన చట్టాల వల్ల రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పనులు నిర్వీర్యం అవుతాయని**

**- సిపిఎం జిల్లా నాయకుడు మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 17 (తెలంగాణ పత్రిక):

కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని సిపిఎం జిల్లా నాయకులు మల్లేశం ఆరోపించారు. వెల్దుర్తి మండలం బండపోసానిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. నూతనంగా తెచ్చిన చట్టం వల్ల కూలీలకు ఇబ్బందులు ఏర్పడతాయని రెండు పూటలా ఫోటోలు తీయడం జరుగుతుందని దీంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.



నూతన చట్టం అమల్లోకి తీసుకురావడం వల్ల రాబోవు రోజుల్లో ఉపాధి హామీ పని నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గౌరీ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంతన్నా కా సహారా మిస్కీన్‌కు లబ్దిదారుల ఎంపిక



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక

తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం పొందుపరచిన లిరేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం" పథకం కోసం లబ్ధిదారుల ఎంపిక ను మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని ఫఖీర్/దూదేకుల/దూదేకుల ముస్లిం కమ్యూనిటీ అభ్యున్నతి, సంక్షేమం కోసం ఫఖీర్/దూదేకుల/దూదేకుల ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు మోపెడ్‌లు/ బైక్/ఈ-బైక్‌లను అందించేందుకు జిల్లాకు కేటాయించిన లక్ష్యం (5) అనుసారంగా ఐదుగురు లబ్ధిదారులను జిల్లా స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి తదితరులు ఉన్నారు.

## ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సులో పాల్గొన్న

**-చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్**




నర్సంపేట మార్చి 17 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ టీఎం అవినాష్, కార్యకలా పాలు నిర్వహణ టీం రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాకు డ్రిల్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ..ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ ఫైర్ సేఫ్టీ ఇంజనీరింగ్ అధికారులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో కర్మాగారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,టౌన్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, పొన్నాల మనీషా-ప్రకాష్, ములుకల వినోద-సాంబయ్య , కొంపల్లి వీణ-విజేందర్ రెడ్డి , వేల్పుల శ్రీలత , ఇస్లావత్ రామ-గోపి నాయక్ , తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా క్రీడ పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక...

**- మండల విద్యాధికారిణి శోభారాణి..**



వీణవంక ప్రతినిధి, మార్చి 17 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల గ్రౌండ్లో మంగళవారం రాబోవు 2026 -27 విద్యా సంవత్సరానికి క్రీడా పాఠశాలకు అర్హులైన విద్యార్థులకు క్రీడలు నిర్వహించి,విజేతలను జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు వీణవంక ఎం.ఈ.ఓ. ఎస్ శోభారాణి తెలిపారు. వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడో తరగతి చదువుతున్న విద్యార్థులకు వివిధ విభాగాలలో క్రీడలు నిర్వహించి జిల్లా స్థాయికి 6 విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. క్రీడ విభాగాలైన హైట్, వెయిట్,పెక్టిజం,వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో , పది మీటర్ల ప్లాటిన్ రన్, బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్, 800 మీటర్ల రన్నింగ్ లో కౌశిక్, మోక్షిత్, అశ్విత్, వివన్, రిషన్, నాని లు జిల్లాస్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వి. శాంత, ఎస్. జి. ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, క్రీడ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి.

- ప్రత్యేక వైద్య నిపుణులచే గ్రామాలలో వైద్య శిబిరాలు.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం, ఐటిడిఎ మార్చి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

వైద్య శిబిరంలో వైద్య సేవలపై వచ్చిన ,గర్భిణీస్త్రీలు ,శిశువులు ,కిశోర బాలికలు , వృద్ధులకు అన్నిరకాలపరీక్షలునిర్వహించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రకాల మొక్కలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మన ఊరు మన నర్సరీ వద్ద మొక్కలను పరిశీలించి , రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తూరు లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, కాసింది పేట గ్రామంలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలపై వచ్చిన ,గర్భిణీ స్త్రీలు ,శిశు వులు ,కిశోర బాలికలు , వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, దానితోపాటు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను పోషక ఆహారాల ప్రాముఖ్యతల పై అవగాహన కల్పించాలని స్పెషలిస్ట్ డాక్టర్లను సూచించారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గదులను, పరిసరాలను, హాజరు పట్టిక రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందు బాటులో లేని అత్యవసర మందులను సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్య సేవల కొరకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోకి వస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో ఇప్పటివరకు 28 మంది గర్భిణీ స్త్రీలు 20 మంది శిశువులు, 25 మంది కిషోర్ బాలికలు 54 వృద్ధులకు వైద్య సేవలు అందించమని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. జంగాలపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన మన ఊరు నర్సరీలోని వివిధ రకాల మొక్కల ఎదుగుదలను జిల్లా కలెక్టర్ పరిశీలించి రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని, ఎండలు పెరుగుతున్న దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీరు అందించాలని, నెట్ హౌస్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పూలు మరియు నీడను ఇచ్చే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం కొత్తూరు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల చివరి దశ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్, విద్యుత్ కలెక్షన్, డోర్స్ ఫిట్టింగ్ తదితర చిన్న పనులను వేగంగా పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధం కావాలని లబ్ధిదారులకు సూచించారు. అనుకున్న సమయానికి ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, పూర్తి అయిన ఇండ్లకు వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాల ని ఆయన సూచించారు. అనంతరం లబ్ధిదారులు కలెక్టర్ తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ. రహీం, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అనేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజమణి సూపర్వైజర్స్ దేవమ్మ నిర్మల మేరీ, ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్సులు ఆరోగ్య కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతగిరిలో సీసీ కెమెరాల ప్రారంభం



ఇల్లంతకుంట, మార్చి 17 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన 17 సీసీటీవీ కెమెరాలను సిరిసిల్ల డీఎస్పీ కత్రోజు నాగేంద్ర చారి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామమంతా కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ చేతుల మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో భద్రతా వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, విపిఓ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం చేయాలి





- డీఆర్డీఓ విద్యా చందన

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 17

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో, ములకలపల్లి మండలం పాతగంగారం గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నాథపురం గ్రామాన్ని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైన్‌లు మరియు సోక్‌పిట్‌ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి, వాటి పురోగతిని సమీక్షించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, వర్షపు నీటి నిల్వలను నివారించడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం ఈ పనులు అత్యంత కీలకమని ఆమె అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జగన్నాథపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్‌పీఏ కలిగిన స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంఘాల ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, రుణాల సక్రమ వినియోగం, ఆదాయ వృద్ధి మార్గాలు, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగంపై సభ్యులకు మార్గదర్శకాలు అందించారు. స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక సాధికారతకు బలమైన వేదికలని, ప్రతి సభ్యురాలు బాధ్యతతో వ్యవహరించి సంఘాలను బలోపేతం చేయాలని డీఆర్డీఓ విద్యా చందన సూచించారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆమె తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య పరిరక్షణ, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి సారిస్తూప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమాఖ్య, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకునేలా సహకారం అందించాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఈ నెల ఆఖరున మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. వడ్రంగి, ప్లంబర్, మేస్త్రి ఇతర ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన బడ్జెట్ లోనే ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, ఆయా మండలాల్లో గుడిసె ల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించాలని, వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. హౌసింగ్, మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయమై జడ్పీ డిప్యూటీ సీఈవో, హౌసింగ్. ఇతర అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ఇండ్లను పూర్తి చేయించాలని ఆదేశించారు.జిల్లాలో గ్రామ సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాల పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని భవనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా వసతులు కల్పించిన తర్వాత ప్రారంభించాలని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, హౌసింగ్ డీఈ సాజిద్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చందుర్తి మండల ప్రత్యేక అధికారి, పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహం స్థలం కబ్జాలకు గురవుతుందా





- తక్షణమే ప్రహరి నిర్మించి స్థలాన్ని కాపాడాలి సంక్షేమ సంఘం డిమాండ్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చి 17,(తెలంగాణ పత్రిక)

గోపినగర్‌లో ఉన్న శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులను కోరారు. వసతి గృహం చుట్టూ ప్రహరి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల స్థలం కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి (డిప్యూటీ డైరెక్టర్) కేశురాం, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌లకు సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గోపినగర్‌లోని బిసి బాలుర వసతి గృహం దశాబ్దాల క్రితమే స్థాపించబడినప్పటికీ ఇప్పటివరకు ప్రహరి నిర్మాణం చేపట్టలేదని పేర్కొన్నారు. ప్రహరి లేకపోవడంతో వసతి గృహం ప్రాంగణం క్రమంగా కబ్జాలకు గురయ్యే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వసతి గృహం చుట్టూ ప్రహరి నిర్మించి, ప్రభుత్వ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు స్థానిక వాసులు పాల్గొన్నారు..

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు..

- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..

ఏటూరునాగారం, ఐటిడిఎ మార్చి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జిల్లాలో సరిపడా నిల్వలు.. యథావిధిగానే సరఫరా జరుగుతుంది. సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలుజిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షిస్తున్న డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ కన్వీనర్ మరియు డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ సందర్భంగా 16.03.2026 న జిల్లాలో 1402 డొమెస్టిక్ సిలిండర్లను డెలివరీ చేశామని తెలిపారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. యథావిధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 46 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 30 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడమే మన లక్ష్యం

**- సిడిపివో ప్రేమలత.**

ఏటూరునాగారం, ఐటిడిఏ మార్చి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల నూతన సర్పంచ్ లకు, సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు ఈ సందర్భంగా పౌష్టికాహార మిషన్ - పోషణ్ 2.0 కార్యక్రమం మరియు బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు సేవలపై అవగాహనకోసం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పీ ప్రేమలత మాట్లాడుతూ పోషకాహారంతో ఆరోగ్యకరమైన చిన్నారులు మాత్రమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని అది మన దేశ అభివృద్ధి సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్య వంతమైన రేపటి సమాజాన్ని తయారుచేసే గురుతర బాధ్యత అంగన్వాడీ టీచర్ల మీద ఉందని, కావున వారంతా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం గ్రామ స్థాయిలో అంగన్వాడీల పనితీరును మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి లో కమిటీలను ఏర్పాటుచేయడం జరుగుతుందని, గ్రామ సర్పంచ్ చైర్పర్సన్ గా ఉన్న ఈ కమిటీ మిగతా సభ్యుల సహకారంతో గ్రామస్థాయిలో అంగన్వాడీలలో సౌకర్యాల మెరుగు, అంగన్వాడీల పనితీరు, వారు అందించే సేవలను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు అన్నారు. గ్రామ స్థాయిలో ఈ కమిటీ ఆధ్వర్యంలో "అమ్మ మాట అంగన్వాడీ బాట" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అలాగే గ్రామ స్థాయిలో లోప పోషణతో బాధపడుతున్న బాలలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ఆయా పిల్లలు సాధారణ స్థాయికి వచ్చేలా అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించాల్సి ఉంటుందని తద్వారా గౌరవ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క నిర్దేశించినట్లు, మా జిల్లా కలెక్టర్ దివాకర తో.ఎస్ పర్యవేక్షణ లో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు. దీనికి గ్రామ స్థాయిలో సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అలాగే అధికార యంత్రాంగం సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపి తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ తరపున నిర్వహించబోవు వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ప్రొటెక్షన్ ఆఫీసర్ . హరికృష్ణ మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయా, సీతక్క మన తెలంగాణా రాష్ట్రం లో బాల్య వివాహాలను నిర్మూలించాలని సకల్పించారని, దీనికోసం బాల్య వివాహం - బతుకు ఆగం అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను



ఏర్పాటుచేయాలని ఆదేశించారని అందులో భాగంగానే బాల్య వివాహాలపై ఈ బాల్య వివాహం - బ్రతుకు ఆగం అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఒక్క బాల్య వివాహాలే కాకుండా పిల్లలకు సంబంధించి ఎన్నో సమస్యలుంటాయని, ఆ సమస్యలన్నింటికి గ్రామ స్థాయిలోనే చట్టపరమైన పరిష్కారం లభించేలా గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీని పని చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీకి చైర్పర్సన్ గా గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తారని, కన్వీనర్ గా స్థానిక అంగన్వాడీ టీచర్ ఉంటారని, అలాగే గ్రామం లోని వివిధ ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా అడ్డుకుంటాయని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తాయని, బాలల పై ఏ విధమైన వేధింపులు జరుగకుండా గ్రామంలో అవగాహన కల్పిస్తాయని తెలపడం జరిగింది. గ్రామ స్థాయిలో బాల్యవివాహాల నిరోధశీ లో ముఖ్య పాత్ర లదేనని, కావున సర్పంచ్ లు తమ తమ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఆ తరువాత సిబ్బంది మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న చిన్నారుల రక్షణ కి 1098/112 టోల్ ఫ్రీ కి ఎలా కాల్ చేయాలి అనే విషయాన్ని డెమో ద్వారా వివరించారు. అనంతరం సఖి సిబ్బంది సఖి ఆధ్వర్యంలో అందించే 5 రకాల సేవలను గూర్చి వివరించారు.ఆ తదుపరి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది వివిధ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ మహిళా సాధికారత పథకాలను గూర్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లకు మరియు అంగన్వాడీ టీచర్లకు వివరించడం జరిగింది. చివరగా ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారా కేంద్రం ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ బాలల హక్కులు, మహిళా హక్కులు అలాగే చైల్డ్ లైన్, సఖి మరియు ఇతర టోల్ ఫ్రీ నెంబర్ల కి సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రాజెక్ట్ పరిధిలోని 3 మండలాలలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ సెక్టార్ల పరిధి లోని సూపర్వైజర్లు, సఖి క్షేత్ర స్థాయి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం, ఐటిడిఎ మార్చి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) గోదామును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గోదాంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగిషర్లను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అత్యంత



కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం సీల్ తీయడం జరిగిందని తనిఖీ చేసిన అనంతరం తిరిగి సీల్ వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్.టి.ఐ మొదటి అప్పీల్

**- ఆర్టిఐ, సి.సి.ఆర్ సభ్యులు బూర్ల శ్రావణ్ కుమార్ వినతి**

**- అనుమతి ఇవ్వడంలో జాప్యం.. రికార్డుల పరిశీలనకు కొర్రీలు**

భిక్కనూరు మార్చి 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో మరియు సరైన సమాచారం అందించడం లేదంటూ ఆర్.టి.ఐ ,ప్రతినిధి, సి,సి,ఆర్ సభ్యులు బూర్ల శ్రావణ్ కుమార్ మంగళవారం మొదటి అప్పీల్ దాఖలు చేశారు.

**అసలేం జరిగిందంటే?**


గతంలో శ్రావణ్ కుమార్ సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) ప్రకారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారం రికార్డుల పరిశీలన కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అయితే సంబంధిత పౌరసమాచార అధికారి ఇచ్చిన సమాధానం అసంపూర్తిగా,అసంతృప్తికరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

**రికార్డుల పరిశీలనకు 'ఫీజు' నిబంధన..**

సమాచారం స్పష్టంగా లేకపోవడంతో,శ్రావణ్ కుమార్ కార్యాలయ రికార్డులను స్వయంగా పరిశీలించేందుకు అనుమతి కోరారు.దీనిపై స్పందించిన అధికారులు వింత నిబంధనను తెరపైకి తెచ్చారు. బ్యాంకు స్టేట్‌మెంట్ల కోసం సుమారు రూ. 3,800/- ఫీజు చెల్లించాలని సూచించారు. ఆనగదు చెల్లించిన తర్వాతే రికార్డుల పరిశీలనకు తేదీలను కేటాయిస్తామని సమాధానం ఇచ్చారు. "చట్ట ప్రకారం సమాచారం ఇవ్వాల్సిన అధికారులు, రుసుము పేరుతో కాలయాపన చేస్తూ రికార్డుల పరిశీలనకు అనుమతించడం లేదు.అందుకే ఉన్నతాధికారులకు మొదటి అప్పీల్ సమర్పించాను." అని తెలిపారు.

**శ్రావణ్ కుమార్, ఆర్టిఐ ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం నిబంధనలను అతిక్రమిస్తూ, పౌరులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ



అప్పీల్‌పై అప్పీలేట్ అధికారి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# చండూరులో బిజెపి బంద్ విజయవంతం

**- కాంగ్రెస్ నాయకులు దాడులను ప్రోత్సహిస్తున్నారు**

**- ఘటన వెనుక సూత్రధారుల పేర్లు బయట పెట్టాలి**

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**





చండూరు తెలంగాణ పత్రిక మార్చి 17

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో ఆదివారం జరిగిన దాడికి నిరసన గా మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో చండూరు పట్టణ బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ వ్యాపార సముదాయాలను బంద్ చేయించడం జరిగింది. అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అటువంటి నాయకులే లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారని. ఏ దాడులు ముందస్తు ప్రణాళికతో జరిగినవేనని,ఇది కేవలం గొడవ మాత్రమే కాదు,బీజేపీ కార్యకర్తలను హత్య చేసేందుకు జరిగిన కుట్ర అని, జిల్లాలో రక్షణ వ్యవస్థ కుంటు పడిందని బీజేపీ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై జరిగిన దాడి హేయమైనదని,ఘటనలో బిజెపి కార్యకర్తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది అని ఈ ఘటనకు నిరసనగా చండూరులో నిర్వహించిన బంద్ విజయవంతమైందని వారు పేర్కొన్నారు.బంద్ ప్రభావం తో దుకాణాలు, వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి.నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడ్డ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.దాడిలో ఆరుగురు కార్య కర్తలకు తలలు పగిలి,ముక్కు,పళ్ళు రాలిపోయాయని,ఒకరి చేయి విరిగిందని ఆయన వివరించారు.బాధితులు వాంతులు చేసుకుంటున్నా, పోలీసులు సరైన నివేదికలు ఇవ్వకుండా కేసును పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా కాంగ్రెస్ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని వారు విమర్శించారు.ఈ దాడిని కేవలం 'పేకాట గొడవ'గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని,307 సెక్షన్ (హత్యా యత్నం) కింద కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.నిందితులను అరెస్టు చేసి మరుసటి రోజే విడిచిపెట్టడం చూస్తుంటే పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ కార్యకర్తలకు 'అతిథి గృహాలు'గా మారాయని ఎద్దేవా చేశారు.మంత్రులు హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తూ పాలనను గాలికి వదిలేశారని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి చేయడం చేతకాదు,కేవలం దాడులు ప్రోత్సహించడం మాత్రమే తెలుసు అని విమర్శించారు.దాడిలో గుర్తించిన 16 మంది నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్, చండూరులో కోడి బ్రదర్స్ గొడవలను ప్రోత్సహిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించాడు. ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను బయట పెట్టాలన్నారు. డిజిపి కి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇప్పటికే ఫిర్యాదు చేశామని, న్యాయం జరగకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించి పట్టణమంతా గస్తీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీరేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు,కోమటి వీరేశం,వంగూరు రాఖి,ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి,సోమ నరసింహ,నకిరకంటి లింగస్వామి,మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,బోడ ఆంజనేయులు,భూతరాజు శ్రీహరి,అన్నెపర్తి యాదగిరి, కోమటి ఓంకారం,రావిరాల శ్రీను,పిన్నింటి నరేందర్ రెడ్డి,పేర్ల గణేష్,బోడ శివ,మన్నెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభను విజయవంతం చేయండి.

**ం- జి సీతారాం,సిహెచ్. రమేష్ నిజామాబాద్ జిల్లా నాయకుల పిలుపు.**

తెలంగాణ పత్రిక బోధన్ మండలం మార్చి 17,



నిజామాబాద్ జిల్లా కోట గల్లీలో గల ఎన్.ఆర్ భవన్ లో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎమ్ఎస్) నిజామాబాద్ జిల్లా ప్రథమ మహాసభను 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, దానికి సంఘ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏ ఐ పి కే ఎం ఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు జి సీతారాం,సిహెచ్. రమేష్ లు పిలుపు నిచ్చారు.మంగళవారం నాడు బోధన్ పట్టణంలోని పాన్ గల్లి లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.ఆర్ భవన్‌లో జరిగే జిల్లా మహాసభకు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను చర్చించుకుని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించు కోవడం జరుగుతుందని ఇట్టి మహాసభలకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారని తెలియజేశారు. పాలక పార్టీలు వ్యవసాయ కార్మికుల పై అను సరిస్తున్న నిర్లక్ష్య వైఖరులను ఎండగట్టడం జరుగుతుందని కావున 20 నాటి మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. సాయిలు, వై.కృష్ణ, గంగాధర్, శంకర్, లక్ష్మణ్., సయ్యద్, సమీర్, నారాయణ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్





ఇల్లంతకుంట, మార్చి 17 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.మంగళవారం ముస్కానిపేట గ్రామంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఆలస్యం కాకుండా వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన కార్మికులు,సామగ్రి సమకూర్చుకుని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. మండలంలో మంజూరైన అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలను కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఇండ్ల గణన ప్రక్రియపై ఎంపీడీఓను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వంతడుపుల గ్రామంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో పలు మండలాల్లో 40 ఎకరాల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడులు, లాభాలు సాధ్యమవుతాయని రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు.ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న, పూల మొక్కలు సాగు చేయవచ్చని, డ్రిప్ ఇరిగేషన్ వంటి సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంటకు మంచి మద్దతు ధర లభిస్తుందని, ఉత్పత్తి సేకరణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు.సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఈ నెల 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన అధికారి శరత్ బాబు, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన



నర్సంపేట/దుగ్గొండి/ మార్చి 17 తెలంగాణ పత్రిక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి నందు సైన్ సర్కిల్లో భాగంగా పాఠశాలలో మెంటరింగ్ రిటైర్డ్ ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ రఘు వర్మ ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల జిజ్ఞాస కలిగించడానికి వివిధ అంశాలను విశదీకరించడం జరిగింది... దుగ్గొండి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఏ రామస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ పట్ల విద్యా పట్ల అవగాహన నిర్వహించిన. ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ రఘువర్మ డాక్టర్ కూరపాటి రాధిక ఎమ్మెస్ ...వివిధ రకాలైనటువంటి నావిగేషన్ సిస్టములు భారత్ యొక్క నావిక్ సిస్టం వివిధ రకాలైనటువంటి ఉపగ్రహాల ప్రయోగాలు వాటి ఉపయోగాలు వంటి అనేక అంశాలను తెలియజేయడం జరిగింది ఈ విధంగా ఒక సైంటిస్ట్ గా మారి ఒక భారతదేశానికి ఏ విధంగా సేవ చేయవచ్చు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఒక రోల్ మోడల్ గా మారడానికి ఏ విధంగా కష్టపడి చదవాలో తెలియపరచడానికి సైంటిస్ట్ తో సహా డాక్టర్ కూరపాటి రాధిక ఎమ్మెస్ ఒబేసిటీ వరంగల్ నుండి విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలు శారీరక మానసిక ఆరోగ్యం సామాజిక ఆరోగ్యం వండి అంశాలను తెలియజేస్తూ ఏ విధంగా నడవడిక ఉండాలో విద్యార్థిని విద్యార్థులకు ఏ విధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయో సమాజం మిమ్మల్ని అనుకరించడానికి ఏ విధంగా నడవడికను అలవర్చుకోవాలో తెలియపరచడం జరిగింది తదనంతరం ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ రఘు వర్మ ని, డాక్టర్ కూరపాటి రాధికా ఎమ్మెస్ ను సత్కరించడం జరిగింది.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళిక ల రూపకల్పన లో జనాభా గణన ఉపయోగ పడుతుందని. అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్

ఏటూరునాగారం, ఐటిడిఏ మార్చి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా, పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తెలిపారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించ బడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా, తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించినట్లు తెలిపారు. జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణ లో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపుకలెక్టర్ సూచించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, నగరంలోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం, స్వయంగా చేయడం శిక్షణలో వివరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ డి ఎం దేవేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు



- సేవల నాణ్యత పై సమగ్ర సమీక్ష.
- రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు.
- ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 17





గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. గుండాల మండలం ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్, రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు. గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా నిర్దిష్ట గడువులో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటకు మినరల్ వాటర్ వినియోగించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. డైనింగ్ హాల్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, టీకాలు సమయానికి వేయించడం, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేసి పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటిస్తూ పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది...






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/03/26

అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గిర్దవర్ రజినీకాంత్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రాన్ని ఏలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా రాష్ట్రంలో విధ్వారంగా పాలన కొనసాగిస్తున్నది అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన పథకాలలో ఇప్పటివరకు కూడా మహిళలకు 2500 రూపాయలు నిరుద్యోగ భృతి ఆసరా పింఛన్లు రైతు భరోసా విద్యార్థులకు స్కాలర్షిప్ రైతులకు యూరియా కొరత కళ్యాణ లక్ష్మికి సంబంధించిన తులం బంగారం ఇండ్లు ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్రంలో అబద్ధాలు చెబుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నది ఈ విధమైన పాలన కొనసాగించినట్లయితే భవిష్యత్తులో కచ్చితంగా బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు కార్యక్రమాలు చేస్తామని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు మండల ప్రధాన కార్యదర్శి మహేష్ బిజెపి సీనియర్ నాయకులు భగత్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ రాజశేఖర్ భీమన్న మరియు తదితరులు పాల్గొన్నారు...

# మందుల ధరలు తగ్గించాలి జిఎస్టి ఎత్తివేయాలి

**-టి యం ఎస్ ఆర్ యు యూనియన్ సభ్యుల డిమాండ్**

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 17 తెలంగాణ పత్రిక




తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ టి యం ఎస్ ఆర్ యు ఆధ్వర్యంలో మెడికల్ రంగంలో నెలకొన్న తీవ్రమైన పలు సమస్యల పరిష్కారం కొరకై నేడు వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యూనియన్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ... "ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాల కోసం త్యాగం చేసే విధానాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. సాధారణ ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు. "మందుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. నకిలీ మందులు మార్కెట్‌లో విస్తరిస్తున్నాయి. ఇవన్నీ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి" అని ఆందోళన వ్యక్తం చేశారు.మందుల ధరలను తక్షణం తగ్గించాలి,నకిలీ నాసిరకం మందుల తయారీ, అమ్మకాలను కఠినంగా అరికట్టాలనీ,మందులు వైద్య పరికరాలపై విధిస్తున్న జిఎస్టి ను పూర్తిగా ఎత్తివేయాలనే పలు డిమాండ్లతో ర్యాలీ తీయడం జరిగిందని వారు అన్నారు.ప్రజల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందనీ " టీఎంఎస్ సార్ యు ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, అధ్యక్షులు వినయ్ కుమార్, రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, నరేష్ , వర్కింగ్ కమిటీ సభ్యుడు శరత్, నాగరాజు,యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మండల కేంద్రంలో విద్యుత్ భద్రత ప్రత్యేక చర్యలు

**-విద్యుత్ ఏ.ఈ సంకీర్తన్ దగ్గరుండి పరిశీలించారు.**

**-జె.సి.బి సహాయంతో విద్యుత్తు లైన్ల దగ్గర ఉన్న చెట్లకొమ్మలను తొలగించారు.**

భిక్నూరు మార్చి 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమైన చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా గ్రామంలోని పలు వీధుల్లో పెరిగిన చెట్లు, ముఖ్యంగా వాటికొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతూ ప్రమాదకర పరిస్థితులను ఏర్పడుతున్నాయి ఈ నేపథ్యంలో,విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండటంతో పాటు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యగా చెట్టు కొమ్మలను తొలగించారు. ఈపనులను మంగళవారం నిర్వహించిన అధికారులు, కరెంటు వైర్లకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను క్రమపద్ధతిలో తొలగించారు. గ్రామస్థులు కూడా ఈచర్యకు సహకరించి,భద్రత పరంగా ఇది అవసరమైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ, వర్షాకాలం మరియు గాలివానల సమయంలో చెట్టుకొమ్మలు వైర్లకు తగలడం వల్ల షార్ట్ సర్క్యూట్‌లు,విద్యుత్ కు అంతరాయాలు మరియు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి సమస్యలు ముందుగా గుర్తించి పరిష్కరించడమే తమ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాల్లో విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్లు ఉంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ చర్యల ద్వారా భిక్కనూరు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా మరింత సురక్షితంగా కొనసాగుతుందని విద్యుత్ ఏఈ సంకీర్తన, లైన్మెన్లు శ్రీకాంతం మాణిక్యం, గంధం వేణు, జేఎల్ఎం శ్రీకాంత్, అధికారులు తెలిపారు.

# అనారోగ్య బాధితులకు అండగా ఎమ్మెల్యే జారె

**-65 సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుల సమర్పణ**

అశ్వరావుపేట ఆర్ సి , మార్చి 17, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చర్యలు చేపట్టారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో 65 ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఆయన అందజేశారు. నియోజకవర్గంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనారోగ్య బాధితులు వైద్య చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా బాధితులకు త్వరలోనే ఆర్థిక సహాయం మంజూరై వారి చికిత్సకు ఊరట లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బీసీ లు అంటే అంత చిన్న చూపా

**-మంత్రి చేసిన వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి లేనియెడల బిసి ఆగ్రహానికి గురికాక తప్పదు..... లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చ్ 17:(తెలంగాణ పత్రిక):-



రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీల పట్ల తనకున్న మనస్తత్వాన్ని తేట తెల్లం చేశారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ జగ్గారెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయితే వంద సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుంటుందని మాట్లాడటం ఆయనకున్న కులపిచ్చి మరియు బీసీలు అంటే చిన్న చూపేనని అన్నారు. ఆయన మాటలు బీసీ పిసీసీ అధ్యక్షుడునీ అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు అయితే ఓర్వలేక పోతున్నారని ఈరోజు బీసీ బిడ్డ టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోనే రెండు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందారని సర్పంచి మరియు మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా గెలిపించి మహేష్ కుమార్ గౌడ్ తన సత్తా చాటారని ఈ విషయం కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీసీలు అంటే మొదటి నుంచి చిన్న చూపేనని అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బీసీ అయితే కూడా ఓర్వలేకే అతనిని చాలా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. వెంటనే కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అతని వ్యాఖ్యలు వెనుక తీసుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురిగాక తప్పదని లింగం గౌడ్ హెచ్చరించారు.

# ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సి బి ఎస్ ఇ స్కూల్ నందు..ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/03/26

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో ఉన్నటువంటి ముస్లిం అధ్యాపక బృందం మరియు విద్యార్థులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి... ఆ అల్లా మహమ్మద్ ప్రవక్త యొక్క అనుగ్రహం మీపై మీ కుటుంబ సభ్యులందరి పై ఎల్లవేళలా ఉండాలని చిన్నారులందరు విద్య తో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆ అల్లా అనుగ్రహంతో మతాలకతీతంగా అందరం కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహిమ శ్రీ సీనియర్ ఉపాధ్యాయులు ఎండి రఫీ, జాకీర, షాను, షహీన్, సుమయ్య, చిన్నలాలు, పెద్దలాలు, మరియు అధ్యాపక బృందం విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/03/26

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఐ ఎం పార్టీ యూత్ లీడర్లు జహంగీర్ అబ్దుల్ రెహమాన్ అస్లాం.. వివిధ పార్టీ నాయకులు.... జిల్లాలోని ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి తనిఖీలో భాగంగా మంగళవారం కలెక్టర్ రిజవాన్ బాషా షేక్ ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచి తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లొ కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నార....

# నేటి సమాజానికి సేంద్రీయ వ్యవసాయం శ్రేయస్కరం: అధికారి తాతారావు.




తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17.

పినపాక మండలం ,జానంపేట గ్రామంలో రైతులకు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం కొనసాగించేలా ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు ముఖ్య అతిథిగా హాజరై సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని, సేంద్రియ పద్ధతులు రైతులకు దీర్ఘకాలంలో లాభదాయకమని, సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించే పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు, ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని ఆయన వివరించారు. రైతులు సహజ వనరులను వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు.ఈ సందర్భంగా ఇప్పటికే సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా ప్రోత్సహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈవోలు, స్థానిక రైతులు పాల్గొన్నారు. గ్రామంలోని మరిన్ని రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని అధికారులు కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

-గాంధారిపల్లిలో ఫామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

-హెల్త్ క్యాంపులో పరిశీలించి రోగులతో ముచ్చటించిన కలెక్టర్



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 17:(తెలంగాణ పత్రిక)

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశాఖ సిబ్బందికి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశించారు. మంగళవారం పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపును ఆమె సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల సరళిని పరిశీలించి రోగులతో ముచ్చటించారు. అనంతరం మండల పరిధిలోని గాంధారిపల్లిలో ఫామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను పరిశీలించారు. కలెక్టర్ వెళ్లిన అనంతరం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. మెదక్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ లో హరి ప్రసాద్, పాపన్నపేట మెడికల్ ఆఫీసర్ అన్వర్, గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బస్సుల బ్యాటరీలు దొంగతనం వ్యక్తి అరెస్టు

-కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించిన సీఐ శ్రీనివాస్



నర్సంపేట మార్చి 17 తెలంగాణ పత్రిక

వరంగల్ రోడ్ లో నిలిపి ఉన్న హైర్డ్ ఆర్టీసీ బస్ లలో బ్యాటరీలు దొంగతనం చేసిన దొంగ ను మంగళవారం రోజు ఉదయం వరంగల్ రోడ్ నర్సంపేట శివారు లో వాహనాల తనికి లు చేస్తుండగా పట్టుకోవడం జరిగింది. కత్తెరపల్లి. చందు తండ్రి శంకర్ గ్రామం ఇటుకలపల్లి ప్రస్థత నివాసం శాంతినగర్ అను వ్యక్తి 4 బ్యాటరి లు ఆటో లో తరలిస్తుండగా పట్టుకొని విచారించగా ఇటీవల హైర్డ్ ఆర్టీసీ బస్ లలో దొంగతనం గూర్చి ఒప్పుకోవడం జరిగింది. అట్టి బ్యాటరీల విలువ 60000/- . అట్టి పట్టుబడిన బ్యాటరీ లు , ఆటో స్వాధీన పరచుకొని నిందితుడిని రిమాండ్ తరలించడం జరిగిందని. టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.... ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్, ఎస్సై రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం అభివృద్ధి నా ధ్యేయం!

-సర్పంచి వెంకటరెడ్డి.



నడిగూడెం, మార్చి 17(తెలంగాణ పత్రిక).

గ్రామంలో వార్డులలో ఉన్న సమస్యలు గుర్తించి ,స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రామాపురం సర్పంచ్ ,నడిగూడెం మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నామా నరసింహారావు, ఉప సర్పంచ్ మందుల నాగార్జున, వార్డ్ మెంబర్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

-సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ధర్నా.

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి17:(తెలంగాణ పత్రిక):-.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కొన్నింటిని మాత్రం అమలు చేసి మిగిలినవి గాలికి వదిలేయటన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం నాడు ధర్నా నిర్వహించారు. మోటార్ సైకిల్ పై స్థానిక సిపిఎం కార్యాలయం నుండి సాగర్ రోడ్డు మీదుగా పట్టణ సమస్యలపై నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం చేరారు. కార్యాలయం ముందు సిపిఎం కార్యకర్తలు స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ మాట్లాడుతూ రోజురోజుకు పట్టణం విస్తరిస్తుందని దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడం



విచారకరమన్నారు. పేద ప్రజలు నిరుద్యోగులు రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు మహిళలు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల కోసం ఎదురు చూస్తున్నారని వారు అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం అందిస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని వారి కోరికను తీర్చకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. ఫ్లై ఓవర్ల నిర్మాణం కొరకు బైపాస్పీ రోడ్డు వద్ద శంకుస్థాపన చేసిన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సి పి ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదే విధంగా యూరియా పై యాప్ ను పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని దాని వెంటనే తొలగించాలని కోరారు. వన్ టౌన్ కార్యదర్శి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ పట్నంలోని తాళ్లగడ్డ ఈదుల గూడా స్మశాన వాటికలో పెండింగ్లో ఉన్న పనులను పూజ చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో నివాస గృహాలపై నుండి వెళ్తున్న హై టెన్షన్ కరెంటు తీగలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, నూకల జగదీష్ చంద్ర, వెంకటరెడ్డి, గోవింద్ రెడ్డి, అరుణ, గోవర్ధన, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

-కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట మార్చి 17 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు.సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో



పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఎక్కువగా పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలకు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలియజేశారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు



సూచించారు.అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకుకేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుంది

-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చారు

-నూతన చట్టాల వల్ల రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పనులు నిర్వీర్యం అవుతాయి

-సిపిఎం జిల్లా నాయకుడు మల్లేశం ఆవేదన వ్యక్తం

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 17 (తెలంగాణ పత్రిక):

కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని సిపిఎం జిల్లా నాయకులు మల్లేశం ఆరోపించారు. వెల్దుర్తి మండలం బండపోసానిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



పథకాన్ని పేరు మార్చి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. నూతనంగా తెచ్చిన చట్టం వల్ల కూలీలకు ఇబ్బందులు ఏర్పడతాయని రెండు పూటలా ఫోటోలు తీయడం జరుగుతుందని దీంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.



నూతన చట్టం అమల్లోకి తీసుకురావడం వల్ల రాబోవు రోజుల్లో ఉపాధి హామీ పని నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గౌరీ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

నల్లబెల్లి మార్చి 17 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రోజు నల్లబెల్లి మండల తాసిల్దార్ కి బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వినయ్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు,కల్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం,వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు




చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరే ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి రాజు మాధురి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి ,సింగిరెడ్డి యాదగిరి ,మండల కార్యదర్శి ఓదెల అశోక్ , మండల కోశాధికారి మురికి మనోహర్ ,సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు ,బోట్ల ప్రతాప్ ,కొండ్లె రమేష్ ,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్ ,పార్టీ నాయకులు భూమా నరేష్ ,రాపర్తి అనిల్ , జన్ను మధు , బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి ఆసుపత్రిపై ఆకస్మిక తనిఖీ

సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని విజయలక్ష్మి ఆసుపత్రిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇటీవల ఆసుపత్రికి సంబంధించిన వైద్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీ సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండటం గమనార్హమైంది. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఎంహెచ్వో వెల్లడించారు. ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి ఆసుపత్రి యాజమాన్యం బాధ్యత అని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

# బైక్ డిక్కీలో నుండి ఎనిమిది లక్షల డబ్బులు చోరీ

తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి), మార్చ్ 17:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని మెటల్ కుంట అనే గ్రామ వాసి అయిన నరసింహ రెడ్డి అను వ్యక్తి మధ్యాహ్నం సుమారు 12గంటల సమయం లో జహీరాబాద్ ఎస్.బి.ఐ బ్రాంచ్ లో తన ఖాతా నుండి 8లక్షలు రూపాయల డబ్బులను విత్ డ్రా చేసుకొని స్కూటీ లో పెట్టుకొని, జహీరాబాద్ లోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర తన స్కూటీని నిలబెట్టి,రిజిస్ట్రేషన్ పని పైన ఆఫీస్ లోపలికి వెళ్లి బయటకు వచ్చి స్కూటీ డిక్కీని తెరిచి చూడగానే డబ్బు కనిపించలేదు అని,అనంతరం ఈ విషయాన్ని బాధితుడు దగ్గరలో ఉన్న జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి జరిగిన విషయాన్ని పోలీసులతో చెప్పగా,జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు దొంగతనం అయిన



స్థలానికి వెళ్లి దగ్గరలో ఉన్న సీసీ ఫూటేజీ ద్వారా పోలీసుల దొంగల ఆచూకీ తెలుసుకొన్నాం అని, తొందరలోనే దొంగలను పట్టుకొని కఠిన చర్యలు తీసుకొంటాం అని అన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టం అని తెలియజేసారు. వెంటనే జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు దొంగతనం



అయిన స్థలానికి వెళ్లి దగ్గరలో ఉన్న సీసీ ఫూటేజీ ద్వారా దొంగల ఆచూకీ తెలుసుకొని తొందరలోనే దొంగలను పట్టుకొని వారి పైన కఠిన చర్యలు తీసుకొంటాం అని అన్నారు.

# నర్మాల లో ఘనంగా షబ్-ఏ-ఖదర్ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని మస్జీద్-ఏ-బిల్ ఖీస్ జహాన్‌లో పవిత్రమైన షబ్-ఏ-ఖదర్ వేడుకలు సోమవారం రాత్రి నర్మాల ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇషా నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు ఖురాన్, హమ్ద్ నాత్ మహఫిల్ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లాహ్ కృప కోసం ప్రార్థనలు చేశారు.హాఫిజ్



మహమ్మద్ వసి ఉల్లాహ్ పవిత్ర రంజాన్ మాసంలో షబ్ ఏ ఖదర్ గొప్పతనం గురుంచి ప్రసంగం చేసారు పవిత్రమైన ఈ రాత్రి సందర్భంగా మస్జీద్ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది ప్రజలు శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ల ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మస్జీద్ ఇమామ్ మహమ్మద్ తాలీం,కమిటీ ఉపాధ్యక్షుడు అసిఫ్, కోశాధికారి సమీర్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, హెదుల్ హుస్సేన్, అహ్మద్, అబ్దుల్ సలాం, అహ్మద్, బాబా, రహీం, వలిఉల్లాహ్, సయుఫ్, జహీర్,ముఖ్య పాత్ర పోషించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

నర్సంపేట మార్చి 17 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నర్సంపేట తాసిల్దార్ కార్యాలయం ఇన్చార్జి సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ కి బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు,కల్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం,వంటి అనేక



హామీలు ఇప్పటికీ అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరే ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్, కట్కూరి దామోదర్, నూనె రంజిత్, గోలి యుగేందర్,రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, మాజీ ఎంపీటీసీ రాజు, మల్యాల వంశీకృష్ణ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, ముత్యాల శ్రీనివాస్,బానోతు రాజేందర్,సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, కొలిపాక అశోక్,పురాని రమేష్,దేవేందర్, తప్పేట్ల సతీష్, బూరుగు సాయి,జరుపుల వీరన్న, బానోత్ సాంబయ్య, జీనుకల ప్రభాకర్, పోతురాజు కార్తీక్ రాజ్,భూక్య మల్లేష్, సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకరమైన దిగుబడి: విలాసాగర్‌లో రైతులకు అవగాహన సదస్సు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామ రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, నిపుణులు రైతులకు సాగు మెళకువలను



వివరించారు.రసాయన ఎరువులు లేకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే విధానాలపై అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతం కావడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన పంటలు అందుతాయని నిపుణులు తెలిపారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు తమ సందేహాలను నిపుణుల ద్వారా నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రణీత, ఏఈవో రజిత, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పన్నులు 100 శాతం వసూలు చేయాలి

-పారిశుద్ధ్య పనులు పక్కాగా చేయాల్ని

-కలెక్టర్ గరిమ అగ్రవాల్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలు, ఇంటి పన్ను వసూలు, పారిశుధ్య పనులు, నీటి సరఫరా, మున్సిపల్ బడ్జెట్, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను లక్ష్యం రూ. 6 కోట్ల 99 లక్షలు కాగా, ఇప్పటిదాకా రూ.5 కోట్ల 66 లక్షలు వసూలు అయ్యాయని, వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.4 కోట్ల 54 లక్షలు లక్ష్యం కాగా, రూ.3 కోట్ల 18 లక్షలు వసూలు అయ్యాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయించాలని ఆదేశించారు. దీంతో 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు



అవుతాయని తెలిపారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. బోర్లకు మరమ్మత్తు చేయించాలని, పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. పబ్లిక్ పార్క్ ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఏబీసీ కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం చాలా కీలకం..



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 17:(తెలంగాణ పత్రిక)

దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం చాలా కీలకమని మై భారత్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర క్రీడా, యువజన మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మై భారత్ పేరిట పలు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రీడాకిట్లు అందజేస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం పాపన్నపేట మండల తరపున పాపనపేటకు చెందిన యువజన యూత్ అసోసియేషన్ ఎంపిక కాదా వారికి కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలపై యువతలో ఆసక్తి పెంచేందుకు ఈ ఏడాది మెదక్ జిల్లాకు సంబంధించి 35 క్రీడా ఇట్లు మంజూరు అయ్యాయన్నారు. సామాజిక సేవలు, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసే సంఘాలకు తొలి ప్రాధాన్యం ఇస్తారని, మై భారత్ ద్వారా క్రీడా కిట్లు పొందాలంటే 18-29 ఏళ్ల లోపు ఉన్న యువత అర్హులని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

-నర్మాల రైతు వేదికలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల రైతు వేదికలో ఏటిఎంఏ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ) ప్రదీప్ కుమార్ మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ) సలావుద్దిన్ నర్మాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) సందీప్ కుమార్ హాజరయ్యారు సమావేశంలో వారు మాట్లాడుతూ సహజ వ్యవసాయం (న్యాచురల్ ఫార్మింగ్) ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం వినియోగాన్ని తగ్గించే విధానాలపై రైతులకు సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సహజ పద్ధతులను అవలంబించాలని సూచించారు ఈకార్యక్రమంలో నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన ఉప సర్పంచ్ సుదర్శన్ కొల్లమడ్డి సర్పంచ్ యాదబోయిన దిలీప్ ఉప సర్పంచ్ లక్ష్మణ్ కోలమద్ది నర్మాల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు పితృవియోగం

-పరామర్శించిన టియుడబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చర్ల శివారు తార్యాతండాలో, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా, మృతదేహం వద్ద నివాళులు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, గూడూరు మండల అధ్యక్షుడు గుర్రం యాకాంబ్రం, జిల్లానాయకులు సత్యనారాయణ, పానుగంటి శ్రీనివాస్ గౌడ్, కోరే పాపయ్య, ఎండి యాకూబ్ అలీ, దేష్ సురేష్, తదితరులు ఉన్నారు.



## నేటి బాలలే రేపటి బంగారు భవితకు మార్గదర్శులు....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/03/26



యాపదిన్నె గ్రామంలో అంగన్వాడి సెంటరలో ఫ్యాను మరియు విద్యార్థులకు విద్యార్థినులకు పలకలు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ హేమలత బ్రెనిష్ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడి టీచర్ బుజ్జి మాజీ సర్పంచ్ ఇన్సెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## రైతుభరోసా 2025-26 యాసంగి దరఖాస్తులకు ఆహ్వానం

-గూడూరు మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని 42 గ్రామ పంచాయతీ లకు చెందిన, కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ వచ్చిన రైతులు, 28-02-2026 వరకు డిజిటల్ సంతకం అయిన వారు, ఇంతకుముందు పాస్ బుక్ వచ్చినా దరఖాస్తు చేసుకోని రైతులు, బ్యాంకు ఖాతా మార్చాల్సిన రైతులు. రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవల్సిన వారు మీ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు కోసం కావలసిన పత్రాలు :- 1)భూమి పాసుబుక్. 2)ఆధార్ కార్డు. 3)బ్యాంకు అకౌంట్. 4) రైతుభరోసా అప్లికేషన్ ఫామ్ మొదలగు పత్రాలు తప్పనిసరి అవసరమని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

## వాణిజ్య పంటలైన ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

-ఆయిల్ పామ్ పంటల సాగు పరిశీలన కోసం 70 బస్సుల్లో రైతులను సిద్ధిపేట జిల్లాకు పంపుతాం

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 17 మార్చి

సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ ఫామ్ పంటతో నే రైతులకు అధిక లాభాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం పాపన్నపేట మండలంలోని గాంధారి పల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారులతో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. వాణిజ్య పంటలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట పెరుగుదలను పరిశీలించిన కలెక్టర్ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆయిల్ పామ్ పంటను సమర్థవంతంగా సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కోసం 2,500 ఎకరాలు లక్ష్యం గా పెట్టుకున్నారని, ఇప్పటికే 2000 ఎకరాలు సాగు అయిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలన కోసం ఈనెల 20,21,22 తేదీలలో సిద్దిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలంకోసం 70 బస్సులు ఏర్పాటు చేసి మెదక్ జిల్లా రైతులను పంపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 17 మార్చి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం -- సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడినవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 గ్రామాలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగా ఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్టెన్షన్ (బీపీ పరీక్ష) ,డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష)క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్) హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313రక్త నమూనాలు సేకరించబడిందన్నారు..ఈ రక్త



నమూనాలను టి-హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి-డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు.. అక్కడ నిర్వహించే పరీక్షల జదీూ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) ఎసాూ1జ(లిపిడ్ ప్రొఫైల్)ాఖీ (లివర్ ఫంక్షన్ టెస్టులు) =ఖీ (రెనల్ ఫంక్షన్ టెస్టులు)అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలుస్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు ప్రజలకు మెరుగైన



సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ప్రజలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. వైద్య స్క్రీనింగ్ శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో హరిప్రసాద్, , మెడికల్ ఆఫీసర్ అన్వర్, సిహెచ్ఓ చందర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో అత్యంత వేగంగా మార్కండేయ స్వామి వారి దేవాలయం పునర్నిర్మాణం

తెలంగాణ పత్రిక టౌన్

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ గారి అధ్యక్షతన ప్రతి రోజూ స్వయంగా పర్యవేక్షణ నిర్వహిస్తూ దేవాలయం నిర్మాణ పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. దేవాలయం నిర్మాణంలో ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తూ, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా పనులు కొనసాగిస్తున్న తీరు స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు గుడి నిర్మాణ కార్మికులతో కలిసి ప్రతి రోజు పనుల పురోగతిని పరిశీలిస్తూ, అతి త్వరగా పనులు పూర్తి అయ్యేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దూడం శంకర్ గారి కృషి, నాయకత్వం వల్ల శ్రీ మార్కండేయ స్వామి



దేవాలయం నిర్మాణం వేగంగా కొనసాగుతుండటంతో భక్తులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తి అయితే సిరిసిల్ల పట్టణానికి



మరింత ఆధ్యాత్మిక కాంతి ప్రసరిస్తుందని భావిస్తున్నారు. సేవాభావంతో ముందుకు సాగుతున్న దూడం శంకర్ గారిని అభినందిస్తున్న ప్రజలు

## జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా ఇమ్రాన్ భాయ్‌కు అభినందనలు

మర్యాదపూర్వకంగా కలిసిన శిష్యుడు -- ఇమ్రాన్ భాయ్‌కు శుభాకాంక్షలు..

తెలంగాణ పత్రిక మార్చి 27 జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా ఎన్నికైన సందర్భంగా, తనకు రిపోర్టర్ ఫీల్డ్‌లో మార్గదర్శకత్వం అందించి జీవితానికి దారి చూపిన గురువు ఇమ్రాన్ భాయ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువు ఇమ్రాన్ భాయ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయాలని ఆ భగవంతుడిని, అల్లాను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.



## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

-మొదటిపేజీ తరువాయి

తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌళిక సదుపాయాలు అభివృద్ధిలో లేవా?. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్దంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా. కానీ ఉండే పరిస్థితులు తేకపోతే ఏమి చేస్తాం.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

-ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 28న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు.మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఎక్కువ కేసుల పరిష్కారం చేయాలని సూచించారు మరియు పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల,




వేములవాడ డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, మేజిస్ట్రేట్లు ప్రవీణ్, సృజన, జ్యోతిర్మయి, కుమారి మేఘన, పోలీసు అధికారులు మరియు కోర్టు మానిటరింగ్ పోలీసులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143